ఉజ్జయిని మహంకాళికి ప్రత్యేక పూజలు

- మాజీ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్

అమ్మవారిని దర్శించుకుంటున్న శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, జూలై21: ఆషాఢమాసం బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పద్మారావు, స్థానిక కార్పొరేటర్ సామలహేమ ఆయనను శాలువాతో సన్మానించారు.

కౌన్సిలర్ గోవింద్‌కుపరామర్శ

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 21: మహబూబ్‌నగర్‌లోని 37వవార్డు కౌన్సిలర్ గోవింద్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దవాఖానకు వెళ్లి గోవింద్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ప్రభుత్వ స్కూళ్లల్లో సౌకర్యాలు కల్పించాలి

- ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత్‌రావు

పేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

నారాయణపేటరూరల్, జూలై 21: ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తే నాణ్యమైన చదువు అందుతుందని ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత్‌రావు అన్నారు. నారాయణపేటలోని అంజనా గార్డెన్స్‌లో తపస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడారు. సుమారు 200మంది ఉపాధ్యాయులకు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు మల్లికార్జున్, గుంపుబాల్‌రాజ్, కిశోర్‌కుమార్ మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో కృష్ణ

నవాబ్‌పేట, జూలై 21: వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డా.కృష్ణ కోరారు. మండలంలోని యన్మన్‌గండ్ల ప్రభుత్వ దవాఖాన ఆవరణలో వివేకానంద విద్యానికేతన్ విశ్రాంత ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డా.కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు. యశోద, ఎల్వీ ప్రసాద్ దవాఖాన, వివిధ ఆస్పత్రుల డాక్టర్లు శిబిరంలో 608మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు భారతి, విజయలక్ష్మి, గోపీకృష్ణ, శివలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

వివాహపరిచయ వేదికను సద్వినియోగం చేసుకోండి

భూత్పూర్,జూలై 21 : ఆర్యవైశ్య యువతీ-యువకులు ఆర్యవైశ్య వివాహ వేదికలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంది శ్రీనివాసులు కోరారు. ఆదివారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో వివాహ పరిచయ వేదికను నిర్వహించారు. పరిచయ వేదికలో 203 అమ్మాయిలు, 250 మంది అబ్బాయిలు పరిచయం అయ్యినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆవోపా అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేత

మూసాపేట, జూలై 21 : రామస్వామి కొండపై వెలసిన రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ఆదివారం భక్తులు రూ.లక్ష అందజేశారు. బీసీ కాలనీకి చెందిన సతీష్‌సాగర్ రూ.1,01116లు ఆలయ కమిటీ అధ్యక్షుడు నరేందర్‌సాగర్‌కు అందజేశారు. షాద్‌నగర్‌కు చెందిన గాజుల భవ్య మల్లికార్జున్ రూ.51,116లు, ముక్తా శాంతిశ్రీశైలం రూ.50,116లు, రాంబాబు, రూ.21,000, భువనేశ్వరి రాజుసాగర్ రూ. 10,116, చర్లపల్లి రవిసాగర్ రూ.5,021లు, వెంకటంపల్లి యాదయ్యసాగర్ రూ.5,021 అందజేశారని అధ్యక్షుడు న రేందర్‌సాగర్ తెలిపారు. కార్యక్రమంలో రాఘవేందర్‌రెడ్డి, ముక్తా నాగేష్, మల్లికార్జున్, శంకర్‌బాబు పాల్గొన్నారు.

అంజన్న ఆలయానికి విరాళం

బాలానగర్, జూలై 21: అభయాంజనేయస్వామి ఆలయానికి పుట్టల మహేశ్‌యాదవ్ రూ.50వేల విలువైన సామగ్రిని విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో జంగయ్య, విష్ణుమూర్తిచారి పాల్గొన్నారు.

ఘనంగా గోరింటాకు మహోత్సవం

మక్తల్‌లో గోరింటాకు పెట్టుకుంటున్న మహిళలు

మక్తల్, జూలై 21: పట్టణంలోని నల్లజానమ్మ ఆలయంలో ఆదివారం గోరింటాకు పండగను భవసార క్షత్రియ మహిళలు ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, నౌలే అనసూయ, కోశాధికారి సరిత, జాయింట్‌సెక్రెటరీ నిమ్మర్ మాధురి పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో

ఊట్కూర్, జూలై 21: ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవాన్ని ఆదివారం స్థానిక భవానీ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అశోక్ కుమార్, రాధ పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
- గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 21: రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ముందస్తు చర్యలు చేపట్టాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్,పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులతో చేపట్టవలసిన చర్యలపై పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్రమత్తంగా ఉంటూ ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీల్లో చెత్తను తొలగించాలని, జిల్లాలోని రిజర్వాయర్, చెరువులలో నీటి వనరులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. నీటి ప్రవాహక ప్రదేశాలు వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలను నిలిపివేసి బారీకేడ్లు, సైన్ బోర్డులు వంటివి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, శిథిలావస్థలో ఉన్న, వర్షానికి కూలిన ఇళ్లలో నివసిస్తున్నవారు అధికారులకు సమాచారం అందిస్తే సహాయ, పునరావాస చర్యలు తీసుకుంటామన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పాఠశాల, గ్రామపంచాయతీ, ప్రభుత్వ

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

భవనాలు గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తక్షణమే ఫోన్ నెంబర్ 08542-241165 కు సమాచారం అందించాలని చెప్పారు.

మహ్మదాబాద్, మూసాపేటలో భారీ వర్షం

మహబూబ్‌నగర్, జూలై 21: మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వాన కురుస్తుండడంతో జిల్లాలో జనజీవనం ఇబ్బందికరంగా మారింది. రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లాలో 15.3 ఎం.ఎం వర్షపాతం నమోదైంది. మహ్మదాబాద్, మూసాపేట 20.0 మి.మీ. కు పైగా వర్షపాతం నమోదైంది.

వర్షానికి కూలిన మట్టిఇల్లు

ఊట్కూర్, జూలై 21: మండలంలో నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిస్తున్న వర్షానికి శనివారం రాత్రి స్థానిక కుమ్మరి వీధిలో శ్రీనివాస్ మట్టిఇల్లు కూలిపోయింది. కుటుంబ సభ్యులు పక్కఇంట్లో నిద్రించడంతో ప్రాణాపాయం తప్పింది. ఇంట్లో తిండి గింజలు, వస్తువులు పాడయ్యాయి. తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

ఊట్కూర్‌లో వర్షానికి కూలిన ఇళ్లు

గురువులు లోకజ్ఞానం నేర్పిస్తారు

- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ



గురువును సన్మానిస్తున్న ఎంపీ డీకే అరుణ

నారాయణపేట, జూలై 21: తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు లోకజ్ఞానం నేర్పించి జీవితంలో ఉన్నత సాయికి చేరేందుకు మార్గం చూపుతారని ఎంపీ డీకే అరుణ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలో తనకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువు కురుమన్నను ఆమె శాలువాతో సన్మానించి, ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని మహాంకాళి మందిరంలో బీజేపీ వార్డు అధ్యక్షుడు రాజేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 101 కొబ్బరికాయల సమర్పణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు రతంగపాండురెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

గీతా పారాయణం ముగింపు

దామరగిద్ద, జూలై 21: మండల కేంద్రంలో గత సంవత్సరకాలంగా కొనసాగుతున్న భగవద్గీత పారాయణం కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా శ్రీగిరి పీఠం సింగారం మఠాధిపతులు శివానంద స్వాములు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ఈశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు

కోయిల్‌సాగర్ నీటిని విడుదల చేయాలి

మరికల్, జూలై 21: ప్రభుత్వం రైతులందరికీ రుణ మాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లంబాడి తిరుపతయ్య, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొందరికే మాఫీ చేసి మిగతా వారిని కించపరిచిన సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. రెండు నెలలు గడుస్తున్నా రైతులకు కోయిల్‌సాగర్ నీటి విడుదలలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆషాఢ పూర్ణిమ వేడుకలు

మక్తల్, జూలై 21: ఆషాఢ పూర్ణిమ సందర్భంగా ఆదివారం మక్తల్ నియోజకవర్గంలో ప్రజలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి మహిళలు పిండి వంటలు చేసి ఆషాఢ చాటను ప్రతి ఒక్కరికీ కొట్టి చాట పండుగ నిర్వహించారు.

వైభవంగా లక్ష్మీవెంకటేశ్వర కల్యాణం

తాలిబొట్టును చూపుతున్న ఆలయ ధర్మకర్త

పాలమూరు, జూలై21: మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు, పర్యవేక్షకులు నిత్యానందచారి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

జడ్చర్ల, జూలై 21: కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు రైతుబీమా కోసం ఆగస్టు 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి గోపినాథ్ ఆదివారం తెలిపారు.

దేవరకద్రలో..

కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో కొత్తగా పట్టాదారు పాసుబుక్కులు పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు.

ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి

రక్తదాన శిబిరంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

నారాయణపేట, జూలై 21: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తదానంతో మరొకరి ప్రాణాన్ని కాపాడిన వారమవుతామని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని పట్టణంలోని సాయిబాబా మందిరం ఆవరణలో స్నేహమిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ఆయన హాజరయ్యారు. ప్రతిఏడాది రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 21యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ జనరల్ దవాఖాన బ్లడ్ బ్యాంకుకు ఇచ్చారు. కార్యక్రమంలో మండలి అధ్యక్షుడు మదన్‌మోహన్ రెడ్డి, కార్యదర్శులు వెంకట్రాములు, సైదప్ప, రమేశ్, బస్వరాజ్, తరుణ్‌రాం, షిరిడీసాయి హనుమాన్ మందిర కమిటీ సభ్యులు జయంత్‌రెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు కాలనీవాసుల వినతి

బాలాజీనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, జూలై 21: భారీవర్షాల కారణంగా పట్టణంలోని పలు కాలనీలో పర్యటించిన ప్రజాప్రతినిధులు దృష్టికి పలువురు సమస్యలను విన్నవించారు. ఆదివారం పట్టణంలోని బాలాజీనగర్ కాలనీలో కాలనీ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించి, సీసీ రోడ్లు వేయాలని కోరారు. భగీరథ పైపులు, వీధిలైట్లు , దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని, వీధికుక్కలు, పందుల బెడద తీర్చాలని కోరారు.

ఇండ్లు కూలిన బాధితులను ఆదుకుంటాం

హన్వాడ, జూలై 21: అకాల వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని టంకరలో పాత ఇండ్లను పరిశీలించి, రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో కొందరికి వంట సామాగ్రి, తాటిపత్రిలు, బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. పాత ఇండ్లల్లో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్టానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయకులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు ప్రస్తావిస్తా

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 21: రియల్ ఎస్టేట్ రంగంలో పని చేస్తున్న వ్యాపారుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో రియల్ ఎస్టేట్ సమస్యలపై తెలంగాణ రియల్ స్టేట్ హెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

సాయిసచ్చిదానందా ఆశ్రమంలో అర్చనలు చేస్తున్న భక్తులు

పాలమూరు, జూలై 21: మహబూబ్‌నగర్ వెంకటేశ్వరకాలనీలో గల శ్రీరాజరాజేశ్వరి మాత, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాల్లో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కౌన్సిలర్ తిరుమల వెంకటేశ్, మాజీ గౌన్సిలర్ ఆంజనేయులు ఉన్నారు. ద్వారకామాయి సాయిబాబా ఆలయంలో, వెంకటేశ్వరకాలనీలోని రాజరాజేశ్వరి, షిరిడి సాయిబాబా, పాలకొండలోని శ్రీ షిరిడిసాయిబాబ ఆలయంలో ఆదివారం సాయిబాబాకు సాయివ్రతాలు చేశారు.

అవధూత మఠంలో..

నారాయణపేట టౌన్, జూలై 21: పట్టణంలోని సద్గురు అవధూత నరసింహ మఠంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మఠం కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

మూసాపేట(అడ్డాకుల), జూలై 21 : మండలంలోని శాఖాపూర్‌లో కందూరుస్టేజీవద్ద సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పోటెత్తారు. సంకల్పసిద్ధి హరిహరక్షేత్రంలోని , బీసీకాలనీలోని, రామస్వామి కొండపై ఉన్న రామలింగేశ్వరస్వామి గుట్టచుట్టు భక్తులు గిరి ప్రదక్షణ చేపట్టారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, జూలై 21: జడ్చర్ల మండలంలో ఆదివారం గురుపౌర్ణమిని ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. మున్సిపాలిటీలోని సకలదేవతల ఆలయంలోని సాయిబాబా మందిరంలో ధర్మకర్తల పాలాది రమేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

కృష్ణలో..

కృష్ణ, జూలై 21: మండల కేంద్రంతో పాటు తంగిడిగిలో కృష్ణానది తీరంలోని దత్తాత్రేయ స్వామి ఆలయాల్లో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయ ముఖద్వారం ప్రారంభం

జిల్లా కేంద్రంలోని కురుహిశెట్టికాలనీలోని అషాఢమాస ఉత్సవాలలో భాగంగా తోట మైసమ్మదేవి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభించారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

భూత్పూర్, జూలై 21 : మండలంలో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమిని నిర్వహించారు. పాల్‌కొండ సాయిసచ్చిందానంద ఆశ్రమంలో ఆదివిధంగా శేరిపల్లి(బీ) గ్రామంలోని సాయిబాబా మందిరంలోను ప్రత్యేక పూజలను నిర్వహించారు.

భవానిమాతకు ప్రత్యేక పూజలు

నారాయణపేటరూరల్, జూలై 21: మండలంలోని సింగారంలోని శ్రీగిరిపీఠంపై కొలువైన భవానీమాత అమ్మవారు గురుపౌర్ణమి సందర్భంగా శాంకాబరిదేవీగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రకరకాల కూరగాయలు, ఆకుకూరలు, వివిధ రకాల ఫలాలతో ప్రత్యేక అలంకరణ చేశారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జూలై21: మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. రుద్రారం శివారులోని సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణ స్థలం వద్ద గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.

ధన్వాడలో...

ధన్వాడ, జూలై 21: మండల కేంద్రంలోని తమ్మలి కృష్ణయ్య ఇంట్లో గురుపాదుక పూజ నిర్వహించారు. గురువులు గిరిధర్‌గౌడ్, సావిత్రమ్మ, కృష్ణయ్యను సన్మానించారు.

మక్తల్‌లో..

మక్తల్ జూలై 21: మక్తల్‌లోని షిరిడి సాయిబాబా, మల్లికార్జున స్వామి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలకు ఆదివారం ఉదయం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవాబ్‌పేట, జూలై21: మండలంలోని ఇప్పటూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1994-95 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 30ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకొని.. గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ప్రస్తుతం వారి వృత్తి, కుటుంబ వివరాలను వేదికపై పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఘనంగా మాణికేశ్వరీమాత జయంతి

నారాయణపేట టౌన్, జూలై 21: పట్టణ శివారులోని పగిడిమారి రోడ్డులో ఉన్న మాణికేశ్వరిమాత ఆశ్రమంలో ఆదివారం అమ్మవారి 91వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారికి డోలారోహణం, అభిషేకాలు, భజన, తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ సభ్యులు, 15వ వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి, భక్తులు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, జూలై 21: మరికల్‌లో శివస్వాములు, గురుస్వామి జగదీశ్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే చౌరస్తాలో మాతామాణికేశ్వరి భక్తులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు.

పాత ఇండ్ల యజమానులకు నోటీసులు

జడ్చర్ల, జూలై 21 జడ్చర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులో వర్షాలకు తడిసి కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లను మున్సిపల్ సిబ్బంది గుర్తించి నోటీసులు ఇచ్చారు. ఆదివారం 14వ వార్డు కౌన్సిలర్ పుష్పలతతో పాటు మున్సిపల్ సిబ్బంది వార్డులో పర్యటించారు. అదేవిధంగా కాలనీలో రోడ్లపక్కన ఉన్న ముళ్లపొదలను, చెట్లను జేసీబీ సాయంతో తొలగించారు. అదేవిధంగా వర్షాలకు అక్కడక్కడ నిలిచిన నీటిని తొలగించారు. ప్రతిరోజు వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తగాంగా ఉండాలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జడ్చర్ల, జూలై 21 జడ్చర్ల మండలంలోని గొల్లపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ అమ్మమ్మ రాజపురం రాములమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కొర్రావత్ రాందాస్‌నాయక్, రాములమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రజలకు ప్లాస్టిక్ కవర్లు పంపిణీ

హన్వాడ, జూలై 21: మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పూరి గుడిసెల్లో ఉన్న వారికి ఇంటిపై కవర్లు వేసుకునేందుకు ఆదివారం మండలంలోని యారోనిపల్లిలో బీజేపీ నాయకులు ప్లాస్టిక్ కవర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుపతయ్య, పుల్లారెడ్డి, రంగారెడ్డి, వెంకటయ్య, విజయ్ పాల్గొన్నారు.

వానరానికి వైద్య చికిత్స

వైద్యసేవల కోసం తీసుకెళ్తున్న గ్రామస్తులు

మూసాపేట(అడ్డాకుల), జూలై 21 : విద్యుత్‌షాక్‌కు గురై బాధపడుతున్న వానరానికి ఆదివారం వైద్యపరీక్షలు నిర్వహించారు. అడ్డాకులకు చెందిన శివకుమార్ ఇంటి వద్ద విద్యుత్ నియంత్రిక వద్ద ఓ వానరానికి విద్యుత్‌షాక్ తగిలింది. మాజీ ఎంపీటీసీ భీమన్నయాదవ్ స్థానికులతో పాటు కలిసి వానరాన్ని అక్కడి నుంచి తీసుకెళ్లి బస్టాండ్ వద్ద పశువైద్యాధికారితో వైద్యసేవలు చేయించారు.

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా చందర్‌నాయక్

నవాబ్‌పేట, జూలై21: మండలంలోని కొల్లూరు పంచాయతీ మదిర సత్రోనిపల్లితండాకు చెందిన విస్లావత్ చందర్‌నాయక్‌ను ఎల్‌హెచ్‌పీఎస్(నంగారభేరి) రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చందర్‌నాయక్‌ను ఆదివారం మండలకేంద్రంలోని బంజారా భవన్‌లో గిరిజన నాయకులు ఘనంగా సన్మానించారు.

హామీలు నెరవేర్చకుంటే నిరసనలు

మహ్మదాబాద్, జూలై 21: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని బీజేపీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు కుర్వ కృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జయవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సిములు పాల్గొన్నారు.

వాహనాలు పరిమిత వేగంతో నడిపించాలి

నారాయణపేట, జూలై 21: వాహనాలు పరిమిత వేగంతో నడిపించాలని ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ బాల్‌రాజ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్ గోవింద్‌రెడ్డి, సంతోశ్, వాహనదారులు పాల్గొన్నారు.

రుణమాఫీకి గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు

పాలమూరు, జూలై 21: మహబూబ్‌నగర్ జిల్లా జిల్లాలోని 16మండలాల ప్రజలు పంట రుణమాఫీ పథకం